కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను సందర్శించిన జేడీ

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : కోటబొమ్మాళి మండలం తిలారు గ్రామంలో ఉన్న కమ్యూనిటీ హైరింగ్ సెంటర్‌ను శ్రీకాకుళం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కే.త్రినాధరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైరింగ్ సెంటర్లో 40% సబ్సిడీతో కూడిన యంత్ర పరికరాలను నిలువ ఉంచడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం వేసవి దక్కులకు అవసరమైన యంత్ర పరికరాలు హైరింగ్ సెంటర్ నుంచి అద్దెకి తీసుకెళ్లవచ్చునని అన్నారు. రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన యంత్ర పరికరాలు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండలం మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, టెక్కలి సహాయ సంచాలకులు బీవీ తిరుమలరావు, కోటబొమ్మాళి మండలం వ్యవసాయ శాఖ అధికారి ఎస్. గోవిందరావు, విఏఏ మాధవి, రైతులు పాల్గొన్నారు.

తరగతుల విలీనంతో పేద పిల్లలకు ప్రభుత్వ విద్య దూరం

- 117 సవరణలతో కూటమి ప్రభుత్వం విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘిస్తోంది

- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తానన్న మోడల్ పాఠశాలల విధానంలో ఎన్నో లోపాలు ఉన్నాయని, వాటి మీద ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు ఎంత గగ్గోలు పెడుతున్నా ఉన్నతాధికారులు ప్రతి శుక్రవారం విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలపై చర్చిస్తున్నామంటూ మొక్కుబడి సమావేశాలతో మభ్యపెట్టి పాఠశాల కుదింపే ప్రధాన లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అధికారులపై ఒత్తిడి చేస్తూ బలవంతంగా తరగతుల విలీనాన్ని అమలు చేసే పనిలో నిమగ్నమై ఉన్నారని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమణమూర్తి అన్నారు. స్థానిక యన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో ఎస్టీయు ముఖ్య నాయకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజూ ఎస్ఎంసి తీర్మాణ కాపీ ఇవ్వాలంటూ రోజుకో ఫార్మేట్లో మోడల్ తీర్మానం కాపీని వాట్సాప్ గ్రూపులో పెట్టి పాఠశాల యాజమాన్య కమిటీ తీర్మానాన్ని చేసి తరగతుల విలీనానికి అనుకూలంగా ఇవ్వమని ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఒక వక్క పరీక్షలు అవుతున్నా ఈ రకంగా ప్రధానోపాధ్యాయులను వేధించడం ఎంత మాత్రం సమంజసం కాదని అధికారుల తీరును తప్పుపట్టారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ కేవలం పంచాయతీ కేంద్రంలోనే కాక ఎన్ని చోట్లైనా మోడల్ పాఠశాల ఏర్పాటు చేయాలని మేము కోరుకుంటున్నామని, అయితే మోడల్ పాఠశాలల కోసం విద్యార్థులను తరలించడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రాథమిక విద్య ఒక కిలోమీటర్ దూరంలో ఉండాలని చెబుతుంటే ఇప్పటికీ అందుబాటులో ఉన్నటువంటి ప్రాథమిక తరగతులను విభజించి అందులో ఒకటి రెండు తరగతులతో ఫౌండేషన్ పాఠశాలలుగా కొనసాగించి మూడు నాలుగు ఐదు తరగతిల్ని వేరే గ్రామాలకు తరలించి అక్కడ మోడల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా చేయటం వల్ల ఇప్పుడున్న ఏకోపాధ్యాయ పాఠశాలలు రెట్టింపు కానున్నాయని, తీరా వేరే గ్రామాలకు తరలించిన తరగతుల పిల్లలు అక్కడకు చేరకుండా ప్రైవేట్ బాట పట్టే అవకాశం ఉన్నదని ఇది విద్యా హక్కు చట్టాన్ని ఉల్లంఘించడం కాదా అని అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో 1854 ప్రాథమిక పాఠశాలలో కేవలం 451పాఠశాల ల నే అధికారులు మోడల్ ప్రైమరీ గా ప్రపోజ్ చేశారని, మరో 103పాఠశాలలపై తర్జన భర్జన వడుతున్నారన్నారు. మరి మిగతా వాటి పరిస్థితి ఏమిటని అధికారులను నిలదీశారు. 268 ప్రాథమికోన్నత పాఠశాలలో కేవలం45 పాఠశాలలను మాత్రమే ఉన్నత పాఠశాలలగా ఉన్నతీకరణ చేసి మిగతా పాఠశాలలను మూత వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని ఇదేనా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం అని ఎద్దేవా చేశారు. ఒకపక్క ఎన్రోల్మెంట్ డ్రైవ్ చేపట్టమని చెబుతూనే మరోప్రక్క ప్రభుత్వం ఇలాంటి గందరగోళ పరిస్థితిని సృష్టిస్తే రేపటి జూన్ నాటికి 3,4,5,6,7,8 తరగతలు తమ ఊరిలో ఉంటాయో లేవో అన్న అయోమయ పరిస్థితుల్లో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఎలా చేరుస్తారని ఆవేదన చెందారు. ప్రభుత్వమే ఇలాంటి అనిచ్చిత పరిస్థితులకు సృష్టించడం సరికాదని, విద్యాశాఖలో ఇంతమంది అధికారులు ఉండగా వేరే శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించి బలవంతపు తరగతుల విలీనానికి ప్రధానోపాధ్యాయులపై ఒత్తిడి చేయడం కూటమినేతలకు ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి కలుగజేసుకొని ఈ ఆనిశ్చితి పరిస్థితికి ముగింపు పలకకుంటే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆగ్రహాన్ని కూటమి ప్రభు త్వం చూడవలసి వస్తుందన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల రామారావు,కె. శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, ఎన్.లక్ష్మణ రావు, డీవిఎన్ పట్నాయక్ పలు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా నిలవాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : దివ్యాంగులైన చిన్నారుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో భారత పునరావాస మండలి (ఆర్సీఐ- న్యూ ఢిల్లీ)తో కలిసి వర్సిటీ విద్యా విభాగం జాతీయ విద్యా విధానం -2020 సూచన సంఘటిత విద్య అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ సంస్థలు మరింత బాధ్యతగా వహించాలన్నారు. దివ్యాంగులకు చట్టం కల్పించిన హక్కులను అందరూ గౌరవిం చాలన్నారు. జాతీయ మేథో వికలాంగుల సాధికారిత సంస్థ (సికింద్రాబాద్) అధ్యాపకురాలు డాక్టర్ కె.లలిత మాట్లాడుతూ సం ఘటిత విద్య ద్వారా అందరికీ సమానత్వం, సమ న్యాయం లభిస్తుందన్నారు. సమగ్ర శిక్షా ప్రాజెక్ట్ అదనపు సమన్వయకర్త డాక్టర్ ఎస్. శశిభూషణ్ మాట్లాడుతూ దివ్యాంగులకు మానవీయ సేవలు అందించేలా ఉపాధ్యాయులను తయారు చేయడమే ఆరీసీఐ శిక్షణా కార్యక్రమాల ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి. అడ్డయ్య, ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్, డాక్టర్ ఎం.అనూరాధ,

6వ తరగతి ప్రవేశ పరీక్ష తేదీ మార్పు

విశాలాంధ్ర - కవిటి : ఏపీ ఆదర్శ పాఠశాలల్లో 2025- 26 విద్యా సంవత్సరంలో 6వ తరగతిలో ప్రవేశం కొరకు ప్రవేశ పరీక్ష తే 20.04.25 ది ఆదివారం నాడు జరగబోవు ప్రవేశ పరీక్షను తే 21.04.25 దిన సోమ వారంకు మార్చడం జరిగిందని కవిటి మండలంలోని రాజపురం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు పాఠశాల యందు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రాజపురం ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షకు హాజ రయ్యే విద్యార్థులకు ఏప్రిల్ తే 16 దీన బుధ వారం అవగాహన సదస్సు నిర్వహించ బడునని, ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

జ్యోతీరావ్‌పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాలి

విశాలాంధ్ర - టెక్కలి : రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు టెక్కలి నియోజక వర్గంలో మండల టీడీపీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బగాది శేషగిరి రావు ఆధ్వర్యంలో ఫులే చిత్ర పటానికి పూల మాల వేసి అయన ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లాలని నినాదాలు చేసారు. ఫులే యొక్క గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో హనుమంతు రామకృష్ణ, మామిడి రాము, ఇప్పిలి జగదీష్, రెయ్యి ప్రీతీష్ చంద్ర, దల్లి ప్రసాద్ రెడ్డి,బెహర కాళీ, సోదిముడి కిరణ్, కొనారి శ్రీను, పంగ మన్మధ రావు, జెంబు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు వితరణ

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987- 88 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠ శాలకు రూ.15 వేలు విలువైన 40 కుర్చీలను శుక్రవారం హెచ్ఎం సనపల. రామ కృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దాతల సహకారంతో విద్యాభివృద్ధి సాధ్యమని, పూర్వ విద్యార్థులకు దన్యవాధలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సనపల.శ్రీపతి, రుంకు. క్రిష్ణారావు, ఎస్ఎంసీ చైర్మన్, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక చైతన్య స్ఫూర్తి పూలే : వాకర్స్ గవర్నర్ కొంక్యాన మురళీధర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సామాజిక చైతన్య స్ఫూర్తిదాతగా మహాత్మా జ్యోతీరావుపూలే నిలుస్తారని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 గవర్నర్ కొంక్యాన మురళీధర్ పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం పట్టణంలోని గాంధీ మందిరం స్వాతంత్ర్యసమరయోధులు సంఘ సంస్కర్తల స్మృతివనంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ మహిళా విద్యతో పాటు సామాజిక అసమానతలు రూపుమాపేందుకు పూలే తన జీవన పర్యంతం పనిచే శాన్నారు. కులాల, మతాల కుమ్ములాటలకు వ్యతిరేకంగా సమాజంలో ఏకత్వం సాధించేందుకు జ్యోతీరావుపూలే చేసిన కృషితో తొలి మహాత్మగా కొనియాడబడ్డారన్నారు. తన భార్య సావిత్రీబాయి పూలే విద్యాభ్యా సానికి అండగా నిలిచి తన ఇంటిలోనే మహిళా పాఠశాలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలో స్త్రీ, పురుషులు సమానమే అన్న భావనను పూలే చాటిచెప్పారన్నారు. నేటి సమాజంలో మహిళా సాధికారిత కోసం మాట్లాడుతున్న పరిస్థితుల్లో స్వాతంత్ర్య పూర్వమే పూలే ఆచరణలో చూపించి మహిళా అభ్యుదయం కోసం పనిచేశారని మురళీధర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులతో పాటు పిరమిడ్ సంస్థ బృందం బిందు మాధవి, బాలాజీ, శాంతి, పొన్నాడ రవికుమార్, జామి భీమ శంకర్, పద్మావతి, బుడుమూరు సూర్యారావు, సువ్వారి రాజారావు తదితరులున్నారు.

ఐతమ్ జాబ్ మేళాకు 100 మంది హాజరు

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్(టొమామ్) నిర్వ హించిన జాబేళాలో వంద మంది నిరుద్యోగులు హాజరయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వర రావు తెలిపారు. వీరిలో 30 మందిని ఎంపికి చేసి అవసరమైన తర్ఫీదును ఇచ్చి పలుదేశాల్లో ఉద్యోగాల నియామక ఏర్పాటును చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలలో ఆ కంపెనీ హెచ్ఐర్ మేనేజర్ శ్రావణి తలశిల హాజరయ్యారని డైరెక్టర్ తెలిపారు.

విద్యార్థులకు అవగాహనా సదస్సు... 2001-2005 విద్యాసంవత్సరంలో ఐతమ్లో ఈసిఈ కోర్సు పూర్తిచేసిన హెచార్ మేనేజర్ శ్రావణి తలశిల డిజైనింగ్ టుమారోస్ కెరియర్ అనే అంశంపై మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసిఈ విభాగం ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రణాళికతో, ఒక లక్ష్యంతో విద్యాబ్యాసం చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్ఐడి డాక్టర్ వి.అశోక్ కుమార్, కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.వి.ఎల్. భవాణీ, విద్యార్థులు పాల్గొన్నారు.

సూదికొండలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలి

విశాలాంధ్ర - పలాస : సూదికొండలో అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని వైసీపీ వట్టణ అధ్యక్షులు శిస్టు గోపి కోరా రు. ఈ మేరకు శుక్రవారం సూదికొండ వాసులతో కలిసి పలాస ఆర్.డి.వో జి.వెంకటేష్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కేంద్రీయ విద్యాలయం కడతాం అంటూ ఎన్నో ఏళ్ళ నుండి పేదలు నిర్మించుకున్న ఇళ్ల నిర్మాణాలను ఆక్రమణల పేరుతో తొలగిస్తున్న సమయంలో కొండను తవ్వకుండా విద్యాలయం నిర్మిస్తామని అధికారులు చెప్పారన్నారు. అయితే నిర్మాణాలు తొలగించిన సమయంలో మొదట మార్కింగ్ ఇచ్చి తొలగించిన స్థలంలో అధికార పార్టీకి చెందిన కొంత మంది పెద్దల స్థలం సుమారు 4 ఎకరాలకు ప్రస్తుతం మిన హాయింపు ఇచ్చినట్లు తెలుస్తుందన్నారు. ఆ 4 ఎకరాల స్థలంను ప్రస్తుతం విద్యాలయం నమూనా స్కెచ్ నుండి మినహాయించడం వలన దానికి బదులుగా ఇప్పుడు కొండ భాగం కలిపి కొత్తగా మార్కింగ్ ఇవ్వడం వలనే కొండను తవ్వి ఎంఐజి లేఔట్ రహదారులకు గ్రావెల్ తరలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయని అన్నారు. అయితే ఎవరి ప్రయోజనాలను కాపాడడం కోసం మొదట అధికారులు జెండాలు పాతి,జేసీబీ పెట్టి చదును చేసిన ఆ స్థలాన్ని మినహాయింపు ఇస్తున్నారో.. ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సూదికొండలో గత వారం రోజులుగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయని ఈ ప్రాంతంలో గతంలో కొంత మంది గ్రావెల్ తవ్వకాలు చేసి కంకర తరలించిన సమయంలో గ్రామస్తులు,ప్రజా సంఘాలు మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద ఎత్తున గ్రావెల్ తవ్వకాలను వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. పురపాలక సంఘం సహాయంతో కౌన్సిల్ తీర్మాణం ఆమోదం చేసి జిల్లా కలెక్టర్ కు పంపించి గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం కేంద్రియా విద్యాలయం నిర్మాణం కోసం అంటూ మరల సూదికొండలో గ్రావెల్ తవ్వకాలు జరుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సూదికొండ, నెమలికొండ పలాస-కాశీబుగ్గ జంట పట్టణాలకు చారిత్రక అనవాలుగా ఉన్నాయని, ఎన్నో రకాల మూగ జీవాలు నివసిస్తున్నాయని తవ్వకాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జీవ వైవిధ్యం దెబ్బతిని పర్యావరణకు ముప్పు ఏర్పడుతుందన్నారు. సూదికొండ చుట్టూ చాలా మంది నిరుపేదలు నివాస గృహాలు నిర్మించు కుని జీవిస్తున్నారని, కొండ భాగం తవ్వడం వలన కొండ చరియలు విరిగిపడి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని తక్షణమే సూదికొండలో జరుగుతున్న గ్రావెల్ తవ్వకాలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేసారు. వినతి పత్రం అందజేసిన వారిలో వైసీపీ పలాస నియోజకవర్గం ట్రేడ్ యూనియన్ అధ్య క్షుడు అంబటి. ఆనందరావు, సూదికొండ యు వజన సంఘం ప్రతినిధులు సీపాన. శ్రీరాములు, సీపాన.అఖిల్ బగాది.సింహాచలం, సీపాన.లోకేష్, కొనారి. ఆది, మల్ల. దిలీ,జోగి. పవన్, దుమ్ము. రాజు, వినమిటి.యర్రంనాయుడు, కూన.చిన్న, మోడి బోయిన, పొన్నాన. చిన్నారావు, దుర్గారావు, ఎన్.బాబూరావు, ఎం.సింహాచలం, ఎం.అసిరయ్య, బి.తారకేశ్వరావు ఉన్నారు.

ఎంజేపీ పాఠశాలలో ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి ఎంజేపీ గురుకుల పాఠశాల లో శుక్రవారం జ్యోతిరావు ఫులే 199 జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎం.కృష్ణ, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఒడిశా సరిహద్దులో బెల్లపు ఊటలు భారీగా ధ్వంసం

విశాలాంధ్ర - సోంపేట : ఆంధ్రా ఒడిశా సరిహద్దు గ్రామాలైన పొట్యాసింగ్, బుడగ, గొంగాపూర్, పురుషోత్తపురం, సిందూర్ పూర్, తదితర గ్రామాల్లో శుక్రవారం ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ ఉభయ రాష్ట్రాల అధికారులు జాయింట్ ఆపరేషన్ నిర్వ హించారు. ఈసందర్భంగా పొట్యాసింగ్ గ్రామంలో 400 లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం చేసి 250 లీటర్ల నాటుసారాను ధ్వంసం చేసినట్లు సోంపేట ఎక్సైజ్ సీఐ కె.బేబీ తెలిపారు. పురుషోత్తపురంలో 1800 లీటర్ల బెల్లపు ఊట, 60లీటర్ల నాటుసారా ధ్వంసం చేశారు. గొంగాపూర్‌లో 3800 లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం చేశారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్ మెంట్ శ్రీకాకుళం, ఇచ్చాపురం, కోటబొమ్మాళి, సోం పేట, పలాస, ఎక్సైజ్, ఈఎస్‌టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లల్లో సృజనాత్మకతను పెంచేందుకే శిక్షణ

విశాలాంధ్ర - జలుమూరు : సమగ్ర శిక్ష, అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ (ఏఎఫ్ఈ)లీడర్షిప్ ఈక్విటీ(ఎల్ఎఫ్ఈ) ఆధ్వర్యంలో తొలి ఏడాది రాష్ట్రస్థాయి పైలెట్ ప్రాజెక్టుగా (విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, జిల్లాలలో హ్యాకథాన్ ఫిర్కి అనే ఆన్లైన్ ప్లాట్ఫారం వేదికగా శిక్షణ పొందిన సుమారు 258 మంది ఉపాధ్యాయులలో 6వ స్థానం గెలుపు పొందిన ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల జలుమూరు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు అయిన ఇప్పిలి వేణుగోపాలరావుకు అమెజాన్ ఫ్యూచర్ ఇంజనీర్ సంస్థ లాప్టాప్ ఎలాక్షలతో బహుకరించారు. పాఠాలతో పాటు కంప్యూటర్ నైపుణ్యాలను నేర్పడం వలన పిల్లల్లో సృజనాత్మకత పెరిగి నిత్యజీవితంలోని సమస్యలను పరిష్కరించుకోవచ్చునని వేణు మాస్టారు అన్నారు. పాఠశాల ఉపాధ్యాయినులు సన్మానం చేశారు.

అడ్డ పనస అయ్యప్ప స్వామిని దర్శించిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం కోదడ్డ పనస గ్రామంలో స్వయంభు అయ్యప్ప స్వామి వారిని శుక్రవారం నరసన్నపేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి సందర్శించే ప్రత్యేక పూజలు చేపట్టారు స్వామి వారి వార్షికోత్సవ సంద ర్భంగా స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్రి వెంకట రమణ, గుమ్మ పాడు సర్పంచ్ బమ్మిడి నాగ రాజు, పార్టీ నేతలు పలువురు పాల్గొన్నారు.

అలుపెరుగని యోధుడు..మహాత్మా జ్యోతిరావు పూలే

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - నరసన్నపేట : అణగారిన వర్గాల కోసం అలుపెరుగని యోధుడు, మహా మనిషి, జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే, రమణమూర్తి ఆయన చిత్రపటానికి, దివంగత ఎన్టీఆర్, ఎర్రంనాయుడు విగ్రహాలకు పూలమాల వేసి, నివా ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక విప్లవకారుడు, మహిళా అభ్యుదయ వాది అయిన జ్యోతిరావు పూలే మహిళల విద్యాభివృద్ధికై పాటుపడిన ఆదర్శ ప్రాయు దన్నారు. సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికై తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు, జ్యోతిరావు పూలే అని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, రోణంకి కృష్ణంనాయుడు, సాసుపల్లి కృష్ణబాబు, గొద్దు చిట్టిబాబు, బోయిన సతీష్, శిమ్మ చంద్రశేఖర్, ముంగి విజయ్‌కుమార్, బతకల సంతోషి, బలగ భారతి, పుచ్చల కల్పన, మెండ రాంబాబు, కోల శ్రీనివాసరావు, వూణ్ణ వేంకటేశ్వరరావు, బతకల గోపి పాల్గొన్నారు.

ఆలయ నిధులు స్వాహా పై దర్యాప్తు జరపాలి..

విశాలాంధ్ర - మందస : మండలం సాబకోట గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన జగన్నాథ స్వామి ఆలయం నిధులు స్వాహా పై ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరిపి బాధ్యులైన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని గ్రామ పెద్దలు, భక్తులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆలయం ప్రాంగణంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది ఇక్కడ రథయాత్ర జరపకుండానే రథయాత్ర జరిపినట్టు దేవాదాయ శాఖ ఉద్యోగులు వారి బంధువుల పేరిట 70 వేల రూపాయలు దేవాలయం నిధులు బ్యాంకు ఖాతా ద్వారా విత్ డ్రా చేసుకున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా కార్యాలయానికి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు స్వాహా పై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోకపోతే మందస దేవాదాయ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కొండా దీనబంధు, బికారి బెహరా, కంసు లక్ష్మణ్, హరి బందు బెహరా, మగత బెహరా, నీలంబర్, రామారావు, జగదీష్, బిసాయిలతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఓటరు లిస్ట్ అవకతవకలకు లేకుండా తయారు చేయాలి

ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి లావణ్య

విశాలాంధ్ర - నరసన్నపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఓటరు లిస్ట్ అవకతవకలు లేకుండా తయారు చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, ఎం.లావణ్య అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి, ఎఈఆర్ఓ అధికారుల ఆధ్వర్యంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇంఛార్జ్, గొద్దు చిటిబాబు మాట్లాడుతూ బి.ఎల్.ఏ, బిఎల్వో సమన్వయంతో ఓటరు లిస్ట్ తయారు చేసినట్లయితే ఎటువంటి అవకతవకలు చోటుచేసుకోవన్నారు. అలాగే మరణించిన ఓటర్లు పేర్లు, వలస వెళ్ళిన వారి పేర్లను తొలగించి, ఓటరు లిస్ట్ తయారుచేయాలని కోరారు. ప్రతీ నెలా 20, 30వ తేదీల్లో బూత్ లెవెల్ అధికారులు, ఏజెంట్లు ఉమ్మడిగా ప్రతీ బూత్‌లో ఓటరు నమోదుతో పాటు మృతి చెందిన వారి పేర్లను తొలగించినట్లయితే ఓటరు లిస్ట్ సక్రమంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎం.సత్యన్నారాయణ, రాష్ట్ర వాణిజ్య కమిటీ సెక్రటరీ, జామి వెంకటరావు, బూత్ కమిటి కన్వీనర్, బోయిన నర్సింహమూర్తి, తెలుగు యువత సభ్యులు, పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ, రావాడ గణపతిరావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశా జ్యోతి మహాత్మా జ్యోతీరావు పూలే

జిల్లా ఎస్పీ కెవి. మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర - విశాలాంధ్ర స్పోర్ట్స్/క్రైం : అణగారిన వర్గాల అభ్యున్నతి కి కృషి చేసి,పనిచేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కొనియాడారు. సామాజిక సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి శ్రీకాకుళం జిల్లా కేవీ మహేశ్వర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక సంఘ సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా నిలిచి, అయన స్థాపించిన సత్య శోధక సమాజం . దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం గా పేరుగాంచి కుల మత వర్గ విబేధాలకు స్వస్తి పలికారు. నాటి కాలంలో విద్యా వ్యవస్థకు పెద్ద పీటవేసి పూలే అతని భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారతదేశంలో మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే భారతదేశం లో బాలికల కోసం మొట్ట మొదటి సారిగా ఒక పాఠశాల ప్రారంభించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అలాంటి మహానుభావుని జీవిత చరిత్రను ప్రతి ఒక్క ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ జయంతి వేడుకల్లో ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్పి శేషాద్రి, ఆర్ఐ కె.నర్సింగరావు,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక చైతన్య విద్య స్ఫూర్తి జ్యోతిరావుపూలే

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : సామాజిక చైతన్య విధ్యా స్ఫూర్తి దాత మహాత్మా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం పట్టణంలోని జ్యోతి రావు పూలే పార్క్ లో పూలే విగ్రహానికి ఎస్సీ /ఎస్టీ/బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ అండ్ ఎస్సీ/ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ ఏపీ అధ్యక్షులు పోతుల దుర్గా రావు అండ్ గంజి ఎజ్రా, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ మోనటరింగ్ కమిటీ సభ్యులు దండాసి రాంబాబు, దాసరి తిరుమల రావు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా విద్యతో పాటు సామాజిక అసమానతలు రూపుమాపేందుకు పూలే తన జీవన పర్యంతం పనిచేశానన్నారు. కులాల, మతాల కుమ్ములాటలకు వ్యతిరేకంగా సమాజంలో ఏకత్వం సాధించేందుకు జ్యోతీరావుపూలే చేసిన కృషితో తొలి మహాత్మగా కొనియాడబడ్డారన్నారు. తన భార్య సావిత్రీబాయిపూలే విద్యాభ్యా సానికి అండగా నిలిచి తన ఇంటిలోనే మహిళా పాఠశాలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలో స్త్రీ, పురుషులు సమానమే అన్న భావనను పూలే చాటిచెప్పారన్నారు. నేటి సమాజంలో మహిళా సాధికారిత కోసం మాట్లాడుతున్న పరిస్థితుల్లో స్వాతంత్ర్య పూర్వమే పూలే ఆచరణలో చూపించి మహిళా అభ్యుదయం కోసం పని చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలోఎస్సీ /ఎస్టీ/బీసీ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ కె ఎన్ మూర్తి, అంపోలు ప్రతాప్, ధనరాజ్ ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు లోపింటి తేజా, ఎన్.రవి, పి.పోలయ్య, కె.హిమశేఖర్, ఈ.తిరుపతిరావు, కె.గోవింద్, డి.హరీష్ తదితరులున్నారు.

మహాత్మా జ్యోతి రావుపూలే ఆదర్శప్రాయుడు

ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర - రణస్థలం : మండల కేంద్రంలో ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతి రావు పూలే ఆదర్శప్రాయుడని ఎమ్మెల్యే ఎన్ఈఆర్ అన్నారు. శుక్రవారం ఆయన జయంతిని పురస్కరించుకొని రామతీర్థం జంక్షన్లో ఉన్న పూలే విగ్రహానికి కూటమి నాయకులతో కలిసి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఈ కార్యక్రమంలో డీజీఎం ఆనందరావు, ముప్పిడి సురేష్, బెండు మల్లేశ్వరరావు, పిసిని జగన్నాధం నాయుడు, లంక ప్రభాకరరావు, పిన్నింటి బానోజీ నాయుడు, గొర్లె శ్రీనివాసరావు, పైడి అప్పడుదొర, మండపాక కనకరావు, ముక్కు ఆదినారాయణ, రౌతు శ్రీనివాసరావు, వద్దాది శ్రీనివాసరావు,మహంతి అనంత్, మాడుగుల శ్రీనివాసరావు, దన్నాన సత్తిబాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విత్తన సేకరణ దినోత్సవం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలం జీడిపుట్టుగ గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విత్తన సేకరణ దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. వ్యవసాయ సిబ్బంది తమ సొంత పొలాల్లో 9 జాతులకు చెందిన 30 రకాల విత్తనాలను ఈ సందర్భంగా సేకరించి ప్రదర్శించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతుల ద్వారా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరల సాగుకు ఈ విత్తనాలను అందించి ప్రోత్సహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 2
శ్రీకాకుళం
శనివారం 12, ఏప్రిల్, 2025

క్రెడిట్ ప్లాన్‌లు తయారు చేయండి : ఉన్నతి డీపీఎం శ్రీధర్

విశాలాంధ్ర - మందస : మహిళ స్వయం శక్తి సంఘ సభ్యులకు గ్రామ గ్రామాన వార్షిక క్రెడిట్ అండ్ లైవ్లీ వుడ్ ప్లాన్ లు ఎన్యుమరేటర్లు ఖచ్చితంగా తయారు చేయాలని జిల్లా ఉన్నతి డిపిఎం మందస ప్రత్యేక అధికారి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం మండల ఏపీఎం పైడి కూర్మా రావు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో వెలుగు బృందాల ద్వారా జరిగే క్రెడిట్ ప్లాన్ సర్వే కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అంబుగాం, లోహరి బంధ, రట్టి, బాలిగాం తదితర గ్రామాలలో సంఘాల పుస్తక నిర్వహణను పరిశీలించారు. మెరుగైన పుస్తక నిర్వహణ కోసం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ మంగమ్మ, డేటా ఎంట్రీ ఆపరేటర్ రాజా, సంబంధిత వి.వో.ఏ.లు ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

పల్లెకు పోదాంతో ప్రజలకు చేరువుగా బీజేపీ : రాష్ట్ర బీజేపీ పదాధికారి వేణుగోపాల్

విశాలాంధ్ర - పలాస : భారతీయ జనత పార్టీ (బిజెపి) దేశంలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజానీకానికి వివరించేందుకు పల్లెకి పోదాం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్నట్లు బిజెపి రాష్ట్ర పదాధికారి పైడి వేణుగోపాల్ అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పెంటిభద్ర మరియు కోసింగపురం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రజలు ఉన్న పెంటిభద్ర గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల మరియు అంగన్ వాడి కేంద్రంను పరిశీలించి, అక్కడ అందిస్తున్న పౌష్టికాహారం పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. బిజెపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం కొసంగిపురం జంక్షన్ లో గల జీడి పరిశ్రమలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తన 11 సంవత్సరముల పాలన లో దేశం కోసం చేసిన సేవలు, అభివృధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు కోసం ప్రజలకు వివరించారు. ప్రముఖ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్బంగా అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన చేపట్టిన ఉద్యమాలు వివరించారు. బిజెపి సీనియర్ నాయకులు బిబి శుభాష్ యాదవ్ కొద్ది రోజులుగా అనారోగ్యంకు గురయ్యారని తెలుసుకొని వారి ఇంటికెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్తితి తెలుసుకొన్నారు. బిజెపి నిర్మాణం లేని రోజుల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సుభాష్ ను పార్టీ లో ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, అతను అందించిన సేవలు పట్ల అభినందించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పైల రాజారత్నం నాయుడు, రామానంద స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు కొర్రాయి బాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు, పలాస నియోజకవర్గం కన్వినర్ రామానంద స్వామి, టౌన్ అధ్యక్షులు పొట్నూరు తారకేశ్వర రావు, కంచరాన భుజంగరావు,రూరల్ మండలం అధ్యక్షులు మామిడి ప్రసాద్బా,టౌన్ ప్రధాన కార్యదర్శి హనుమంతు రామారావు, పట్టణ కోశాధికారి కొమటూరి పాపారావు, కార్యదర్శి శ్యామ్ కుమార్, తమ్మినాన మాధవరావు, మరడ మనోజ్, బూర్జపేట హరికృష్ణ, లక్కోజు ధర్మారావు, పూజారి చెల్లయ్య, సంపతిరావు నాగేశ్వర రావు, గొంటి అప్పారావు కొంచాడ దిల్లేశ్వర రావు, ధర్మా రావు, పూతిక ధర్మారావు,బెవర షణ్ముఖ రావు, తదితరులు పాల్గొన్నారు.

గారమ్మ తల్లి ఆలయం వద్ద తాగునీటి బోర్ ఏర్పాటు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం లక్కీ వలస పంచాయతీలో గల గద్దలపాడు గ్రామదేవత గారమ్మ తల్లి ఆలయం వద్ద శుక్రవారం తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. లక్కీ వలస పంచాయతీ మాజీ సర్పంచ్ శ్రీరంగం రాజులు, మాజీ ఎంపీటీసీ శ్రీరంగం ఎర్రయ్య బోరు ఏర్పాటుకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఆదేశాలతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బోర్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారన్నారు. సముద్రపు ఒడ్డుకు వెళ్లేటప్పుడు అమ్మవారి ఆలయానికి వెళ్ళేటప్పుడు తాగునీటి బోర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

విద్యార్థులకు ఇంటర్నర్ షిప్

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వేసవిలో ఇంటర్నర్ షిప్ కోసం స్థానిక జెఆర్ పురం మరియు పైడి భీమవరం సచివాలయాల్లో విద్యార్థులకు 10రోజులు శిక్షణ ఇస్తూ వీరిద్వారా ఐటి మరియు ఆన్‌లైన్ లాంటి టెక్నీకల్ విషయాలలో మండలం లోని వివిధ గ్రామాల్లో అవగాహన కల్పించే విషయమై వీరికి శిక్షణ ఇస్తున్న జెఆర్ పురం సచివాలయం నకు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ మరియు ఐటి విభాగం ట్రైనర్ రత్న బాబు, డిజిటల్ అసిస్టెంట్ బాణాల అనిల్ వాసు పరిశీలించారు. విద్యార్థులు ఎలా శిక్షణ పొందుతున్నారో చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర - కవిటి : పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ సూపర్వైజర్లు జె. లక్ష్మీ, పి. పల్లవి, జీ. కృష్ణవేణిలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని 106 అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్ పరిశుభ్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్ కపాసుకుద్ది-2, కె. కొజ్జిరియా అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తల్లులు, గర్భిణులకు మొదటి 1000 రోజుల పోషకాహార ప్రాముఖ్యతపై, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, ఆరోగ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - పలాస : కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్.పి. కెవి మహేశ్వర రెడ్డి అన్నారు. ప్రజలు వారి సమస్యలు తెలిపేందుకు సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం పోలీసు కార్యాలయానికి రావడం కష్టతరమని భావించి ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషనులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ,పరిష్కార కార్యక్రమం నిర్వహించి ప్రజలు నుంచి వినతులు స్వీకరిస్తున్నా మన్నారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి 12 వినతలు స్వీకరించడం జరిగిందన్నారు.ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సివిల్, కుటుంబ కలహాలు, మిస్సింగ్,ఇతరత్రా అంశాలపై మెత్తానికి 12 ఫిర్యాదులు అందాయని పోలీసులు తెలిపారు.

కుల వివక్ష నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే పోరాటం



విశాలాంధ్ర - టెక్కలి : కుల వివక్ష నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే పోరాటం ఎన్నటికీ మరువలేనివని బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాంజీ మాట్లాడుతూ పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను మరియు బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మీనారాయణ,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

13వ తేదీ నాటికి అంబేద్కర్ కాంస్య విగ్రహం పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలోని అంబేద్కర్ జంక్షన్‌లో చేపట్టిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకి సంబందించిన పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. అంబేద్కర్ జంక్షన్‌లో కాంస్య విగ్రహం ఏర్పాటుకి సంబందించి కొనసాగుతున్న పనులను శుక్రవారం ఆయన జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డిఓ సాయి ప్రత్యూషలతో కలసి పరిశీలించారు. ఇప్పటి వరకూ జరిగిన పనులను చూసారు. ఇంకా జరగాల్సిన పనుల కోసం ఆరా తీసారు. దళిత సంఘాల జెఏసి నేతలు త్రైక్వాండో శ్రీను, కంఠ వేణు, రమణ మాదిగ, బోసు మన్మధ రావు మాదిగ తదితరులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలను కూడా తెలుసుకున్నారు. జంక్షన్ మధ్యలో ఉండే వైర్లు,స్తంబాలను తొలగించాలని కలెక్టర్ ఆదేశలు ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో పాటు కాంట్రాక్టర్‌కి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకి సంబందించిన పనులు పూర్తి చేసే విషయంలో పలు సూచనలు చేసారు. ఈ నెల 13వ తేది నాటికి పనులన్నీ పూర్తి కావాలని స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎం.ఇ,హెల్త్ ఆఫీసర్ తదితరులతో పాటు దళిత నాయకులు పురుషోత్తం రాంబాబు,పెయ్యల చంటి తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - రణస్థలం : మండలంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పర్యటించారు. రణస్థలం మండలంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన యంత్ర సేవా కేంద్రాల పని తీరును జిల్లా వ్యవసాయ అధికారి కోరాడ త్రినాథరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అల్లివలస, కోటపాలేం, పాత్రపల్లి పంచాయితీలో యంత్ర సేవా కేంద్రాన్ని పర్యవేక్షించి, రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకి పరికరాలు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని గ్రూప్ సభ్యులుకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏడీఏ భవాని శంకర్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, యంత్ర సేవా కేంద్రం పనితీరు మరియు రిజిస్టర్లుని నిర్వహించడం విధిగా చేపట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ మరియు గ్రామీణ వ్యవసాయ సహాయకులు, సీహెచ్‌సీ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి జోరు పెంచండి : ఎంపీపీ

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలంలో అభివృద్ధి జోరు పెంచాలని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, మండల ఇంజనీరింగ్ అధికారి రమేష్, డిజిటల్ అసిస్టెంట్లతో సమా వేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతం చేయాలని కోరారు. అనేక గ్రామాల్లో అర్ధాంతరంగా నిలిపి వేసిన సామాజిక భవనాలు, జగనన్న కాలనీల్లో ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామానికి వేసవిలో మంచినీటి కొరత లేకుండా చూడాలని అన్నారు.

యంత్ర సేవా కేంద్రాలు పరిశీలన

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మండలంలో 2021-22 సంవత్సరంలో ప్రభుత్వం 50శాతం డీసీసీబీ రుణ సహాయం, 40శాతం రాయితీలతో ఏర్పాటు చేసిన యంత్ర సేవా కేంద్రాలను మండల వ్యవసాయాధికారి బొర్ర నర్సింహమూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు రుషికుద్ద, లక్కవరం, బారువ, బారువపేట, సోంపేట గ్రామాల్లోని రైతులు నిర్వహిస్తున్న యంత్ర సేవా కేంద్రాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సేవా కేంద్రాల ద్వారా రైతులకు ప్రైవేటు కన్నా తక్కువగా యంత్రాలను అద్దెకు అందజేస్తారని తెలిపారు.

జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర - నరసన్నపేట : బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, జ్యోతిరావు పూలేను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో జ్యోతిరావుపూలే 199వ జయంతి సంధర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు విద్య అవసరమని, పోరాటం చేసిన పూలే అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, వాన గోపి, రాజాపు అప్పన్న, కెసిహెచ్ బి.గుప్తా, సురంగి నర్సింగరావు, ముద్దాడ బైరాగినాయుడు, దండి జయప్రకాష్, వైశ్యరాజు కేశవరాజు పాల్గొన్నారు.

రెవిన్యూ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

సమీక్ష సమావేశంలో కమిషనర్ రామారావు

విశాలాంధ్ర - పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ రెవెన్యూ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు అన్నారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధి వార్డు సచివాలయాల సిబ్బంది మరియు నోడల్ అధికారులతో మున్సిపల్ కార్యా లయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి మున్సిపల్ కమిషనర్ల వర్క్ షాప్ లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు ఉన్నతాధికారుల సూచనల మరియు ఆదేశాలు సిబ్బందికి వివరించారు. మున్సిపాలిటీని ఆర్థికంగా బలోపేతం చేయడానికి అదనపు ఆదాయం వచ్చే నూతన ప్రణాళికలను రూపొందించుకోవాలని, అన్ని విభాగాల్లో ఆదాయాలను పెంచుకోవాలని, తద్వారా మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవాలని ఉన్నతాధికారులు సూచించిన అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఆస్తి పన్ను వసూళ్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ వీటన్నిటిని కూడా పరిగణలోకి తీసుకొని ప్రణాళికలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో జరుగుతున్న సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు సరఫరా, రహదారులు మరియు కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయాలంటే మున్సిపాలిటీ ఆదాయ వనరులు పెంచుకోవాలన్న ఆలోచనతో విధులు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో కార్యాలయం మేనేజర్ ప్రభాకర్ రావు , నోడల్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

విప్లవ పోరాటాలకు నిత్య చలనశీలి కామ్రేడ్ పైలా వాసుదేవరావు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : వర్తమాన భవిష్యత్ విప్లవ పోరాటాలకు నిత్య చలనశీలతను రగిలించే పోరాట తెగువను అందించిన విప్లవ పోరాట యోధుడు పైలా వాసుదేవరావు అని, ఆయన అమరత్వం చెందే నాటికి సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడని విప్లవ పోరాటాల చరిత్రలో చిరస్మరణీయుడని న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి తాండ్ర ప్రకాశరావు అన్నారు. శుక్రవారం పైలా 15వ వర్ధంతి సందర్భంగా వజ్రపుకొత్తూరు మండలం రిట్టపాడులోని పైలా స్మారక స్తూపం వద్ద పార్టీ శ్రేణులు, పైలా కుటుంబ సభ్యులు, పలు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పైలాకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశరావు మాట్లాడుతూ భారత దేశ విముక్తికి సాయుధ పోరాటమే సరైన మార్గమని చాటి చెప్పి అందుకు అవసరమైన సమరశీల ప్రతిఘటనా పోరాటాలను నిర్మించడం తక్షణ కర్తవ్యమని కామ్రేడ్ పైలా చాటి చెప్పారని, జీవితమంతా నిబద్ధతతో కూడిన పోరాటంతోనే తన తుది శ్వాసను విడిచారని అన్నారు.నూతన ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాల్లో భాగంగా పైలా చూపిన బాటలోనే వ్యవసాయక విప్లవ కర్తవ్యాలను నిర్వర్తించడమే పైలాకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని ప్రకాశ్ అన్నారు. ఏప్రిల్ 13 ఆదివారం ఉదయం 10 గంటలకు పలాసలో న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పైలా స్మారక సభ జరుగుతుందని, ప్రజలంతా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు, పీడీయస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.వినోద్, ఏ.ఐ.కె.యం యస్. జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, పలు ప్రజా సంఘాల నాయకులు ఆర్. మాధవరావు, టి.మల్లేశ్వరావు, ఎస్.రామారావు, పాపయ్య, అప్పయ్య, గోపి, జానకమ్మ, తాతారావు, పైలా కుటుంబ సభ్యులు రామారావు, కృష్ణప్రసాద్, ప్రసాద్, అప్పారావు, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ కళాకారుల విప్లవ గీయాలతో నివాళులు అర్పించారు.

చేపల వేట కోసం చెరువు నీరంతా ఖాళీ

అనుమతులు లేకుండా చేపల పెంపకం

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మేజర్ పంచాయతీలో అనేక వ్యవహారాలు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. అడిగే నాధుడు లేకపోవడం, ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం కారణంగా సోంపేటలో గల పలు చెరువుల్లో చేపల పెంపకం ఇష్టారాజ్యంగా చేపడుతున్నారు. చేపలను పట్టుకునేందుకు ఆయా చెరువుల్లో భారీ ఇంజన్లు పెట్టి నీరంతా తోడేస్తున్నారు. ఇంత ఘోరమైన పరిస్థితులు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. శుక్రవారం నాటి పరిస్థితులు గమనిస్తే సోంపేట శివారున దుర్గమ్మతల్లి గుడి పక్కనున్న చాకిరేవు చెరువు సాయంత్రానికల్లా ఖాళీ అయిపోయింది. భారీ ఇంజన్ పెట్టి చెరువులో నీరంతా తోడేసారు. ప్రతి నీటి బిందువును సంరక్షించుకోవాలంటూ ఉపన్యాసాలు చెప్పే అధికారులు గాని పెద్దలు గాని కనీసం నోరెత్తే పరిస్థితి లేకుండా పోయింది. ముందు వేసవిలో చెరువుల్లో, గుంటల్లో ఉండే నీరు ఎంత విలువైనదో ఎవరికి తెలియని విషయం కాదు. ఇప్పటికే చుట్టుప్రక్కల బోరుబావులకు నీరందక మొరాయిస్తున్న పరిస్థితుల్లో ఇలా చెరువులో నీరంతా చేపల వేట కోసం పట్టపగలే తోడేస్తున్నా నివారించే నాధుడు లేకపోవడం గమనార్హం.

కమిటీ నియంత్రణలో ఆలయ పరిసరాలు:

దుర్గమ్మతల్లి ఆలయం ఇంచుమించుగా చెరువు అంచునే నిర్మాణం జరిగింది. ఆలయానికి ఆనుకుని వెడల్పైన గట్టు, ఆ పక్కనే ఉన్న చాకిరేవు చెరువు ఇదంతా కలిపి ప్రస్తుతం ఆలయ కమిటీ గుప్పెట్లోనే ఉన్న సంగతి బహిరంగ రహస్యం. చెరువుగట్టును లోపల ఏర్పాటు చేసిన లేఅవుట్‌లకు రహదారిగా అవకాశం కల్పించిన వ్యాపారులతో ఒప్పందాలు చేసుకోవడంతో పాటు చెరువులో చేపల పెంపకాన్ని కూడాను కమిటీ ఆదీనంలోనే జరుగుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా చేపల సాగుకు పంచాయతీ అధికారులు చెరువులను లీజుకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈఓ శాంతకుమారి వద్ద ప్రస్తావించగా ఏ ఒక్క చెరువు లీజుకు ఇవ్వలేదని విశాలాంధ్ర వద్ద స్పష్టం చేశారు. దీంతో పాటు పంచాయతీలోని రామసాగరం చెరువులను ఇదే విధంగా నీరు తోడేసినట్లు తెలుస్తోంది. అధికారులు ఇటువంటి అక్రమాలపై చోద్యం చూడడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా చెరువుల సంరక్షణ, లీజుల వ్యవహారాలపై పంచాయతీ పాలకులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఈనెల 16న డిగ్రీ విద్యార్థుల పేరెంట్స్ సమావేశం



విశాలాంధ్ర - నరసన్నపేట : ఈ నెల 16వ తేదీన ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో విద్యార్థుల తల్లితండ్రులు, కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్, డా.వి.లత తెలిపారు. శుక్రవారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి విధ్యార్థుల తల్లితండ్రులు తప్పకుండా హాజరై, తమ అమూల్యమైన సలహాలు అందచేసి, కళాశాల సర్వతోముఖాభివృద్ధికి సహకారం అందించాలన్నారు.

సామాజిక ఉద్యమ కర్త..జ్యోతిరావు పూలే : సామాజిక ఉద్యమ కర్త మహాత్మా జ్యోతిరావు పూలే ముంబైలో కార్మికుల పని గంటల తగ్గింపు కోసం పోరాడి ప్రజలచే మహాత్మా బిరుదు పొందారని ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకులు, వి.సిహెచ్.వేంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం కళాశాలలో మహాత్మా జ్యోతిరావుపూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి, అధ్యాపకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్. శాంతిహేమ్, అధ్యాపకులు, డా.జి.రవికుమార్, డా.పి.అన్నాజీరావు, పవిత్ర, పల్లవి, కృష్ణవేణి, నాగరాజు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర - టెక్కలి : పారిశుద్ధ్య మెరుగు పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య అన్నారు. మండలంలోని టెక్కలి మేజర్ పంచాయతీలో శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ సమస్యలను ఆదాయ వనరులను గురించి కార్యదర్శి శశిధర్‌ని అడిగి తెలుసుకున్నారు. పంచాయతీలో చెత్త ఎక్కడ కనిపించకూడదని సూచించారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, వేసవి కాలంలో ఎక్కడ త్రాగునీటి ఎద్దడి లేకుండా స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. మంచినీటి ట్యాంకులులో 15 రోజులకు ఒకసారి క్లోరినేషన్ చేయాలని సూచించారు. అనంతరం ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ను పరిశీలించి, పూర్తి మొత్తంలో షెడ్ను వినియోగించుకోవాలని తెలిపారు. కార్యాలయంలో ఉన్న వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

పలాస జనసేనలో పదవులపై ఆశలు.. ఎదురుచూస్తున్న ఆశావాహులు..!

విశాలాంధ్ర - పలాస : పలాస నియోజకవర్గంలో జనసేన నాయకులు ఆశల పల్లకిలో ఊగుతున్నారు. జనసేన పార్టీకి అధిక సంఖ్యలో కార్యకర్తలు ఉన్న వారిని సరైన మార్గంలో నడిపించేందుకు నాయకులు కరువయ్యారు. గతంలో నియోజకవర్గానికి సంబంధించి డాక్టర్ దుర్గారావు, సుజాత పండా, కోత పూర్ణ చంద్రరావు, కోన కృష్ణారావు, హరీష్ కుమార్ శ్రీకాంత్, సంతోష్ కుమార్ పండాలు, శంకు శ్రీకాంత్‌లు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అయితే వీరిలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోత పూర్ణ చంద్రరావు వైసీపీలో చేరి రెండేళ్ల తరువాత మాతృ పార్టీకి వచ్చారు. సుజాత పండా కూడా జనసేనలో గుర్తింపు ఇవ్వడం లేదని వైసిపి కండువా ధరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికలు రావడం టిడిపి బిజెపి జనసేనలు కూటమిగా పోటీ చేయడం విజయం సాధించడం జరిగిపోయింది. పలాస టిడిపి అభ్యర్థి గౌతు శిరీష విజయానికి జన సైనికుల కృషి అధిక శాతం ఉన్నట్లు వచ్చిన మెజార్టీ బట్టి తేటతెల్లమైంది. కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్, మంత్రులుగా మరి కొంత మంది జన సైనికులు కొలువు తీరారు. అయితే నామినేటెడ్ పదవుల విషయంలో మాత్రం జనసేన పార్టీ నేతలు భారీగా ఆశలు పెంచుకున్న గాని పదవులు పంపకంలో అనుకున్న స్థాయిలో ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో.. జన సైనికులు లోలోపల మధన పడవలసిన పరిస్థితి దాపురించింది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు సంబంధించి మూడు జాబితాలు విడుదల చేసినప్పుడు కీలక నామినేటెడ్ పదవులన్నీ టిడిపి నేతలకే దక్కాయి. మొదట వరుసలో నియోజవర్గానికి చెందిన డాక్టర్ దుర్గారావు కు రజక కార్పొరేషన్ డైరెక్టర్ పదవి మాత్రమే దక్కింది. నాలుగో జాబితాలోనైనా పలాస నియోజకవర్గంలో కొన్ని పదవులైన జన సైనికులకు వరిస్తాయని భావించారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత జన సైనికులకు కొన్ని పదవులు వస్తాయన్న ఆశతో ఎదురు చూసినప్పటికీ వారి ఆశలు నెరవేరక పోవడంతో పలువురు జనసేన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2024 ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి కి కాకుండా టిడిపి అభ్యర్థికి పలాస టికెట్ కేటాయించినప్పటికీ, గౌతు శిరీష విజయానికి కృషి చేసిన జనసేన క్యాడర్ కు తగినంతగా గుర్తింపు లేకుండా పోయిందని కొందరు జనసేన నేతలు వాపోతున్నారు.

పార్టీ కోసం పని చేస్తున్న నాయకులకు గానీ, కష్టపడుతున్న కార్యకర్తలకు గానీ ఎటువంటి భరోసా లభించడం లేదని, కూటమిలో భాగంగా ప్రభుత్వంలో భాగస్వామ్యం అయినా గాని.. క్షేత్రస్థాయిలో మాత్రం జనసేనకు లభించాల్సిన గౌరవం లభించడం లేదని పలువురు జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టినప్పటి నుంచి నేటి వరకు అనేక మంది నాయకులు జనసేనలో పనిచేస్తున్నారు. వారితోపాటు అనేకమంది కార్యకర్తలు కూడా జనసేన పార్టీ కోసం నిరంతరం శ్రమించారు. అయితే ప్రస్తుతం నామినేటెడ్ పదవులు మూడో జాబితా విడుదల చేసినప్పటికీ.. జనసేన పార్టీ నేతలకు సముచిత స్థానం దక్కకపోవడంతో ఆ పార్టీలో నామినేటెడ్ పదవులు ఆశించిన ఆశావాహుల కలలు చెదిరిపోయాయి. అయితే కొందరు తమ పేరు ఉంటుందని ఆశగా ఎదురు చూసిన వారికి నిరాశ మిగిలింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నడుస్తున్నప్పటికీ, పలాసలో కూడా టిడిపి నేతల పెత్తనం కొనసాగడంతో, జనసేన పార్టీ కార్యకర్త లకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించకపోవడంతో .. వారంతా డీలపడ్డారు. ఇప్పటికే టిడిపికి చెందిన వద్ద బాబురావుకు కీలకమైన రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చారు. అలాగే నియోజకవర్గ పరిధిలో గల కీలకమైన పలాస ఏఎంసీ చైర్మన్ పదవి కూడా టిడిపికి చెందిన మల్ల శ్రీనివాస్‌కు కట్టబెట్టారు. ఇప్పటివరకు మూడు జాబితాలు విడుదల చేసినప్పటికీ.. జనసేన పార్టీకి తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో.. నాలుగో జాబితా లోనైనా తమ పేరు ఉంటుందని ఆశగా కొందరు నాయకులు ఎదురుచూస్తున్నారు.

అయితే వారి ఆశలు ఫలించి నామినేటెడ్ పదవులు వస్తాయన్న నమ్మకం లేదనేది జరుగుతున్న పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. కూటమిలో భాగంగా తెలుగుదేశం, బిజెపి, పార్టీలు భాగస్వామ్యం కావడం మరి కొన్ని పదవులు వస్తాయన్న ఆశతో మౌనంగా జన సైనికులు ఎదురుచూస్తున్నారు. ప్రధాన సామాజిక వర్గాలలో మత్స్యకారులు, యాదవులు, ఆదివాసీలు, కింతలి కలింగులు, రజకులు, కళింగ కోమట్లు పదవులు ఆశిస్తున్నప్పటికీ ఎవరికి ప్రాధాన్యత ఇస్తారన్న నమ్మకం మాత్రం జనసైనికుల్లో రోజురోజుకు సన్నగిల్లిపోతుంది. అయితే ఇటీవల పలాస నియోజకవర్గంలో జన సైనికులు నిర్వహించుకున్న సమావేశంలో భవిష్యత్తులో తమ పాత్ర ఏమిటో.. నిర్దేశించుకున్న లక్ష్యాలను జనసేన పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడంతో కొన్ని నామినేటెడ్ పదవులు వరిస్తాయన్న నమ్మకంతో జన సైనికులు ఎదురుచూస్తున్నారు.

జిల్లా కేంద్ర రూపు రేఖలు మారుస్తా

రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా కేంద్ర రూపు రేఖలు మారుస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, బిసి సంఘం నాయకులు శుక్రవారం పొన్నాడ బ్రిడ్జి వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వాంబే కాలనీ వద్ద రూ.5 కోట్లుతో నిర్మించిన వెనుకబడిన తరగతుల సంక్షేమ భవన సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవం రోజున 5 కోట్ల రూపాయలతో నిర్మించిన బిసిల భవన సముదాయాన్ని ప్రారంభించడం ఒక గొప్ప శుభపరిణామన్నారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత వచ్చే సమస్యలను ముందుగానే ఆయన గుర్తించిన మహనీయులన్నారు. నేటి తరం ఆయన ఆశయాలను కొనసాగించి ముందుకు తీసుకువెల్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించినట్లు చెప్పారు. పదవుల్లో ఉన్నప్పుడు పనులు చేపడితే అవి శాశ్వతంగా ఉంటాయని, తాను మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రతీ శాఖలను శాశ్వత పనులు, ప్రజలకు ఉపయుక్తమైన పనులు చేపట్టినట్లు వివరించారు. 13 జిల్లా కేంద్రాల్లో బిసి సంక్షేమ భవనాలు మంజూరు చేసి ఒక్కో భవనానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన్నట్లు చెప్పారు. ఇదే భవన సముదాయంలో పైన రెండు రూంలు ఏర్పాటు చేసి ఐఏఎస్, ఐపిఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు సంబంధించిన మంత్రితో మాట్లాడుతానన్నారు. పక్కనే ఖాళీగా ఉన్న స్థలంలో ఓపెన్ ఆడిటోరియం ఏర్పాటు చేస్తే వివాహాలు చేసుకోవచ్చున్నారు. డబ్బులు చెల్లించలేని పేద బిసి ప్రజలు పెళ్ళిల్లు చేసుకునే వారికి ఇస్తే ఆశయం సార్థకమవుతుందన్నారు. నిర్వహణ ఔట్ సోర్సింగ్ కు ఇవ్వమని కలెక్టర్ కు సూచించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో బిసిలు కోరుకున్న వస్తువులు తీసుకున్నట్లు చెప్పారు. ఆ వస్తువులు గొడౌన్స్ ఉంచితే వాటిని గత ప్రభుత్వం బిసిలకు పంపిణీ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గొడౌన్స్ తెరచి చూస్తే వస్తువులన్నీ పాడైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమం పునఃప్రారంభిస్తామన్నారు. బిసిల కోసం అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం బాగోలేపోతే కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని అనుకున్నానని, ఆ బాధ్యతను సంబంధిత వర్గానికి అప్పగించి ఈ నెల 14వ తేదీన కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తామన్నారు. మార్కెట్ లో సమూల మార్పులతో రూపు రేఖలు మారుస్తామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని అధునాతన సౌకర్యాలతో పిపిపితో నిర్మిస్తామన్నారు. పి-4 ను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లా ఆర్థికంగా వెనుకబడిన జిల్లా అని, అన్ని వనరులు ఉన్నప్పటికీ జిల్లా అభివృద్ధి జరగడం లేదని తెలిపారు. అభివృద్ధి చేస్తామంటే ధర్నాలు చేస్తారన్నారు. జిల్లా అన్ని జిల్లాలతో పోటీ పడాలని అందుకు అందరూ తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా బిసి భవన సముదాయాలను ప్రారంభించుకోవడం గొప్ప శుభపరిణామన్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వం హయాంలో శంఖు స్థాపన చేసిన మంత్రి తిరిగి అదే మంత్రి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. బిసి సంక్షేమ శాఖకు ఇది గొప్ప ఆస్తి అన్నారు. దీనిని జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వచ్చిన వెంటనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్పొరేట్ కళ్యాణ మండపాలకు దీటుగా బిసిల భవనం నిర్మించినట్లు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జన్మదినాన్ని స్మరించుకొని ఈ దినాన్న బిసి సంక్షేమ సముదాయ భవనం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని వివరించారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. బిసిల అభివృద్ధికి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఒక ప్రత్యేక పాఠశాలను పూణేలో ఏర్పాటు చేసి తన భార్య అయిన సావిత్రి భాయి పూలేకు విద్య నేర్పించి ఆమెనే ఉపాధ్యాయురాలినిగా చేసిన మహనీయులన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని ఆయన కోరారు. శ్రీకాకుళం ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష మాట్లాడుతూ ఆరోజు చేసిన త్యాగాలను నేడు ఆ ఫలాలు అనుభవిస్తున్నట్లు చెప్పారు. బడుగు, బలహీన వర్గాల వారికి ఎన్నో చట్టాలు చేసిన మహనీయులన్నారు. శాసన మండలి మాజీ సభ్యులు పీరుకట్ల విశ్వప్రసాద్ మాట్లాడుతూ భవనాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన పూర్తి చేయకపోవడం వలన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి భవన సముదాయాన్ని పూర్తి చేసి ప్రారంభించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు పైడిశెట్టి జయంతి, బిసి సంక్షేమ శాఖ అధికారి అనూరాధ, బిసి కార్పొరేషన్ ఇడి గడ్డెమ్మ, తహసీల్దార్ గణపతిరావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పిఎంజె బాబు, బిసి, ఎస్సీ, మైనార్టీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టిక ఆహారమే మహాభాగ్యం

విశాలాంధ్ర - పోలాకి : అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారమే మహాభాగ్యమని అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం పల్లె పేట గ్రామం అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల్లో పోషణ్ పక్వాడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నా రులు పోషకాల పై తీసుకోవలసిన జాగ్రత్తలపై లబ్ధిదారులకు అవగాహన కల్పి ంచారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఎన్ఎంయూ కార్మికులు నిరసన

విశాలాంధ్ర - టెక్కలి : తమ సమస్యలు పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎంయూ కార్మికులు శుక్రవారం ఆర్టీసీ డిపో ఎదుట ఆందోళన చేశారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిపో ఎదుట ధర్నా చేపట్టినట్లు నాయకులు తెలిపారు. 1/2019 సర్కులర్ అమలు చేయాలని అక్రమ సస్పెన్షన్లను ఎత్తి వేయాలని, మహిళా ఉద్యోగాలకు పిల్లలు సంరక్షణ సెలవులు ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు, కార్మికులు తదితరులు ఉన్నారు.

అమ్మవారికి వెండి కిరీటం బహుకరణ

విశాలాంధ్ర - కవిటి : కవిటిలో వెలసిన చింతామణి అమ్మ వారుకు ఆ గ్రామానికి చెందిన మాజీ పీఏసీ అధ్యక్షులు, ఉషోదయ గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబు, మంగమ్మ దంపతులు అమ్మవారికి రూ. 1,50,000 విలువ చేసే వెండి కిరీ టాన్ని శుక్రవారం బహు కరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దంపతులను ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

పోలాకిలో అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పోలాకి : స్థానిక శ్రీశ్రీశ్రీ దేవ శాస్తా అయ్యప్ప స్వామి (విష్) పండగ జన్మదిన మహోత్సవ వేడుకలు తేదీ12.4.2025 నుండి 14.4.2025 వరకు జరుగుతున్నట్లు ఆలయ అర్చకులు మామిడి రామ శర్మ సోదరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 5 గంటల నుండి సుప్రభాత సేవ, శరణు ఘోష, అభిషేకం సాయంకాలం భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజులు పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం స్వామివారి అన్న ప్రసాదం ఉంటుందని తెలిపారు. భక్తులు యావన్మంది పాల్గొని స్వామివారిని దర్శించుకునే భాగ్యం అందరికీ కలగాలని కోరారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అయ్యప్ప గురు పెద్దలు ఆలయ కమిటీ గ్రామ ప్రజలు సహకారంతో నిర్వహిస్తున్నట్లు పరిసర ప్రాంతాల నుండి భక్తులు పాల్గొని కమిటీకి సహకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - పోలాకి : పరిసరాల శుభ్రత అందరి బాధ్యతని సంతలక్ష్మీపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి వై వి రమణ అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో కళాజాత బృందం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రత దోమల నివారణ ప్లాస్టిక్ వాడకం తగ్గింపు మంచినీటి పొదుపుగా వినియోగించడం తడి చెత్త పొడి చెత్త వేరు పరిచి స్వచ్ఛ సేవలకు అప్పగించడం తదితర విషయాలు గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రెటరీ పావని గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కూటమి బాటలు

రూ. 3 కోట్లతో రహదారులకు మంత్రి అచ్చెన్నాయుడు శంకుస్థాపన

విశాలాంధ్ర - టెక్కలి : గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, టెక్కలి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యపరిశ్రమల శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం ఆయన రూ.3 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ నిధులు రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధుల (ఎస్డిఎంఎఫ్) నుంచి మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఆయన, తొలుత నర్సిపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారి ఎన్హెచ్-16 నుండి బూరగాం రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం, దిమిలాడ - లింగాలపాడు, బూరగాం - చిన్నమర్రిపాడు, చినమర్రిపాడు - బూరగాం మార్గాల్లో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా బూరగాం గ్రామంలో రూ.7 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది అని ఆయన పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రజల తరపున, తన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉన్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతాం. జూన్ లో పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అమ్మకు వందనం పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో రూ.15 వేలు జమ చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు.

- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు... గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తమ ఊర్లకు ప్రాధాన్యత ఇస్తున్నందుకు మంత్రికి, ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, పలాస ఆర్డిఓ కే.వెంకటేష్, ఆర్ అండ్ బి ఎస్ఈ జాన్ సుధాకర్, టెక్కలి ఈఈ వి. సత్యనారాయణ, డిఈ రవికాంత్, ఏఈ జగదీష్, పంచాయతీరాజ్ డిఈ సుధాకర్, పలువురు ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

యంత్రసేవా కేంద్రాలను వినియోగించుకోవాలి

పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు మధుబాబు

విశాలాంధ్ర - మెలియాపుట్టి : గ్రామాలలోనున్న రైతులు తాము సాగుచేస్తున్న వ్యవసాయానికి అవసరమైన యంత్ర పరికరాలను అద్దె ప్రాతిపదికన పొందుటకు దగ్గరలో ఉన్న రైతు సేవకేంద్రాలను సంప్రదించాలని పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. మండలంలో గల కోసమాల, వసుందర, దీనబంధపురం, రామచంద్రపురం తదితర వ్యవసాయ యంత్ర సేవా కేంద్రాలను శుక్రవారం వ్యవసాయధికారి ఎస్. దానకర్ణుడుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతు సేవ కేంద్రాలకి ప్రభుత్వం నుంచి రాయితీపై వచ్చిన యంత్ర పరికరాలను సిహెచ్సి గ్రూప్ సభ్యులతో మాట్లాడి అద్దె ప్రాతిపదికిన వినియోగించుకోవచ్చునన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి రైతులతో అనేక అంశాలను మాట్లాడారు. ఈ సందర్శనలో ఏడి మధుబాబు తోపాటు వ్యవసాయధికారి దానకర్ణుడు, గ్రామ వ్యవసాయ సహాయకులు నరేంద్ర, యమునా, మనీషా త్రినాథ్, సిహెచ్సి గ్రూపు సభ్యులు, రైతులు తదితరులున్నారు.

కేజీబీవీలో జ్యోతి రావుపూలేకు ఘన నివాళులు..

విశాలాంధ్ర - హిరమండలం : అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, పని చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మాజ్యోతి రావు పూలే అని కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎస్ కృష్ణవేణి కొనియాడారు. సామాజిక సంఘసంస్కర్త, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని శుక్రవారం హిరమండలం కేజీబీవీ స్కూల్ లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఉపాధ్యాయునిలు విద్యార్థునిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ కృష్ణ వేణి మాట్లాడుతూ సామాజిక సంఘ సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా నిలిచి, అయన స్థాపించిన సత్య శోధక సమాజం దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం గా పేరుగాంచి కుల మత వర్ణ విబేధాలకు స్వస్తి పలికారు. నాటి కాలంలో విద్యా వ్యవస్థకు పెద్ద పీఠా వేసి పూలే అతని భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారతదేశంలో మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పూలే భారతదేశం లో బాలికల కోసం మొట్టమొదటిసారిగా ఒక పాఠశాల ను ప్రారంభించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని అలాంటి మహానుభావుడు యొక్క జీవిత చరిత్రను ప్రతి ఒక్క ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

36 రోజుల తర్వాత స్వగ్రామానికి మృత దేహం

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం ఆర్.బెలగాం గ్రామానికి చెందిన తిప్పిన భుజంగరావు (43) ఇరాక్లో తే 06.03.25 దిన ఓ కంపెనీలో పని చేస్తుండగా గ్యాస్ లీక్ అవ్వడంతో భుజంగ రావు మృతి చెందారు. అప్పటి నుంచి మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తు న్నారు. 36 రోజుల తర్వాత శుక్రవారం ఉదయం స్వగ్రామానికి చేరుకుంది. దీంతో భార్య జయ, ఇద్దరు కుమార్తెలు దీక్ష (9), రిషీ (6), తల్లి దమయంతి, గ్రామంలో వారి బంధువులు కన్నీరు మున్నీరుగా రోధించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి కృషిచేసిన కేంద్రమంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ కు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ఆకట్టుకుంటున్న రామాయణ కథాగానం...

విశాలాంధ్ర - ఆమదాలవలస : మండలం కొత్తవలస గ్రామం కోదండ రామ ఆలయం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలు కొన సాగుతున్నాయి. ఈనెల ఆరవ తేదీ ఆదివారం నుండి ఈ ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. 39 సంవత్సరాలుగా ఆలయం వద్ద శ్రీరామ నవమి ఉత్సవాలను కమిటీ సభ్యులు, గ్రామ స్తులు, పరిసర గ్రామాల సహాయ సహకారు లతో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద తొమ్మిది రోజులు పాటు సంపూ ర్ణ రామాయణ కథనాన్ని ఏర్పాటు చేశారు. తిరుపతి వాస్తవ్యురాలు హరికథా కళా ప్రపూర్ణ కుమారి సి.షణ్ముఖి భాగవతారిణిచే సంపూర్ణ రామాయణం(వాల్మీకి రామాయణ) కథాగా నాన్ని ఆలపిస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం 7:00 నుండి రాత్రి 10:30 వరకు కథాగానాన్ని ఆలపిస్తున్నారు. షణ్ముఖి ఆలపిస్తున్న కథాగా నం గ్రామస్తులను ఆకట్టుకుంటుంది. పిన్న వ యసులోనే ముచ్చటగా కథాగానాన్ని ఆల పించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కథాగానం ఈనెల 14వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. వయోలిన్ సహకారం దూసి రమేష్ మాస్టారు అందిస్తుండగా, తబలా వాయిద్య సహకారం తిరుపతికి చెందిన టి సుబ్రమణ్యం అందిస్తున్నారు. శ్రీరామనవమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఈనెల 15వ తేదీన ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

మరమ్మతులకు నోచుకోని జగతి, శిలగాం రోడ్

నరకయాతన అనుభవిస్తున్న ప్రయాణికులు

విశాలాంధ్ర - కవిటి : జగతి, శిలగాం రోడ్ మరమ్మతులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించి నెలలు గడుస్తున్న రోడ్డు తవ్వకాలు చేపట్టి పనులు పూర్తి చేయలేదు. దీంతో ప్రయాణికులు ఆ మార్గం గుండా వెళ్లాలంటే నరకాన్ని చూస్తున్నారు. ఆర్ అండ్ బి పరిధిలోగల జగతి, శిలగాం రోడ్ పనులు ప్రారంభించి సుమారు రెండు నెలలు కావస్తున్న సంబంధిత అధికారులు మాత్రం నిద్ర మత్తులో ఉన్నారని వాహన చోదకులు మండిపడుతున్నారు. అక్కడక్కడ గోతులు గల రోడ్డును సుమారు రెండు మాసాల క్రితం గుత్తేదారు యంత్రాలతో చిన్న గుంతలు తవ్వి రహదారి ధ్వంసం చేశారని అన్నారు. దీనిపై సంబంధిత గ్రామాల ప్రజలు ఆర్ అండ్ బి అధికారులకు పలుమార్లు విన్నవించిన పనులు పూర్తి చేయకుండా కాలయాపం చేస్తున్నారని తెలిపారు. ధ్వంసం చేసిన రహదారితో తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని సంబంధిత అధికారులు పనులు పూర్తిచేసి వాహన చోదకులకు మోక్షం కలిగించాలని కోరారు.

ఉన్నత పాఠశాలగా మార్చాలి

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం పెద్ద కలసుకుద్దిలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చాలని ఆ గ్రామానికి చెందిన పెద్దలు, యువకులు శుక్రవారం ఎంఈవో ధనుంజయ మజ్జికి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద వినతి పత్రం అందజేశారు. ఉన్నత పాఠశాలకు సరిపడ విద్యార్థులు 301 మంది మా గ్రామ పాఠశాలలో ఉన్నారు. ఉన్నత పాఠశాల లేకపోవడంతో 9వ, 10వ తరగతి చదుకునేందుకు పక్క గ్రామం ఉన్నత పాఠశాలకు మరియు ప్రైవేటు పాఠశాలలకు మా గ్రామం నుంచి 500 మంది విద్యార్థులు వెళుతున్నారు. ఉన్నత పాఠశాలగా మార్చితే వారంత మా గ్రామంలోనే చదువుకునే వీలుంది కనుక తమరు మా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి మా పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ల్లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వర్సిటీలో వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజిని, ట్రిపుల్ ఐటీలో క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ కేవీజీడీ బాలాజీ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



జలుమూరు : మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని సారవకోట మండలం అవలింగి జెబీటి పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ పూలమాలవేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహిళా విద్యకు ప్రార్థన చేసిన జ్యోతిరావు పూలే జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకోవాలని కోరారు. పూలే అడుగుజాడల్లో ముందుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

కబ్జా చేసిన స్థలాన్ని అప్పగించండి

ఉరఫ్ విజయభాస్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం పట్టణం, ఒన్ వే ట్రాఫిక్ రోడ్డులో గల టి ఎస్ నెంబర్ 882 లో గల మా పూర్వీకులు నుండి సంక్రమిస్తున్న స్థలాన్ని కొందరు అక్రమంగా కబ్జా చేశారని, ఈ స్థలాన్ని మాకు అప్పగించాలని స్థలం వారసులు పుప్పాల విజయ భాస్కర్ కోరుతున్నారు. తమ పూర్వీకులు ఆస్తి 339/1902 లో కొనుగోలు చేసారని, గత ప్రభుత్వంలో భూ కబ్జా జరిగిందన్నారు. శ్రీకాకుళం నగరం లో వన్ వే ట్రాఫిక్ రోడ్ లో గల స్థలం టీఎస్ నెంబర్ 882 గల స్థలం మా పూర్వీకులు మా ముత్తాత పుప్పాల రంగనాయకులు 1902 లో కొనుగోలు చేశారు. గోడిగట్ల పెద్ద రామన్న వారి దగ్గర నుంచి కొనుగోలు చేసారని మా ఆస్తికు ప్రభుత్వానికి కట్టవలసిన పన్నులు కూడా కదుతున్నాం అయిన ప్పటికీ మాకు న్యాయం గరట్లేదని మేము మా స్థలం దగ్గరికి వెళ్తే రౌడీలతో గుండాలతో బెదిరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అర్జీ ద్వారా తెలియజేయడంతో ఆయన సకాలంలో స్పందించి రెవెన్యూ మంత్రి కు ఈ విషయంపై సమగ్రత రిపోర్ట్ చేయమని ఆదేశాలు జారీ చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించుకుని తమకు న్యాయం చేస్తారని కోరుతున్నారు.

కమ్యూనిటీ ఐరన్ కేంద్రాలను పరిశీలించిన ఏవో సురేష్

విశాలాంధ్ర - జలుమూరు : ప్రభుత్వ ఆదేశాల మేరకు జలుమూరు మండలం పెద్దదూగం జోనంకి రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న కమ్యూనిటీ ఐరింగ్స్ సెంటర్లను వ్యవసాయ అధికారి కొంఖ్యాన సురేష్ శుక్రవారం పరిశీలించారు. ప్రతి కమ్యూనిటీ హైరింగ్స్ సెంటర్లో వ్యవసాయ పనిముట్లు రైతు సేవా కేంద్ర పరిధిలో అద్దెకి ఇవ్వడానికి ఆ రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు అందుబాటులో ఉన్నది లేనిది పరిశీలించినట్లు వ్యవసాయ అధికారి కే సురేష్ తెలిపారు. సెంటర్ కన్వీనర్ మరియు గ్రూపు సభ్యులకు రైతులకు సరైన ధరలు ట్రాక్టర్ మరియు ఇతర వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉంచాలని తెలియజేయడం జరిగినది. మిగిలిన అన్ని రైతు సేవ కేంద్రాల పరిధిలో ఇటువంటి కేంద్రాలు వ్యవసాయ పనిముట్లు అందుబాటులో చేస్తామని తెలిపారు.

వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు తనిఖీ

విశాలాంధ్ర - కవిటి : వైయస్సార్ ప్రభుత్వం రాయితీ పై రైతు సంఘాలకు అంద జేసిన వ్యవసాయ పరికరాలు ఏవో పిరియా శ్రీదేవి తనిఖీ చేశారు. కస్టమ్ హైరింగ్ సెంటర్స్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచాలని ఆమె క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం లోని రాజపురం, జగతి, బెజ్జిపుట్టుగ, ప్రగఢపుట్టుగ గ్రామాల్లో గల కస్టమ్ హైరింగ్ సెంటర్స్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓటిబి. శ్రీ కళ్యాణ్, విఏవో లు గణపతి, అమూల్య, సమన్వయ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - గార : ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. తొలి రోజు పల్లెనిద్రలో భాగంగా బందరువానిపేటలో ఎమ్మెల్యే బస చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటిస్తూ పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు. ముఖ్యంగా త్రాగు నీరు సమస్య ఉందని ప్రజలు తెలియజేశారు. వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. స్థానిక సిబ్బందితో మాట్లాడుతూ పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సకాలంలో కాలువల్లో పూడికలు తొలగించాలని చెప్పారు. వ్యాధులు ప్రబలకుండా దోమల మందును పిచికారి చేయాలన్నారు. ముఖ్యంగా మురుగునీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆరోగ్యం బాగుంటేనే అన్ని సౌకర్యాలు ఉన్నట్టు అని ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయిస్తోందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పక్కదాని పట్టించడంతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక దుర్భరంగా తయారైందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నారన్నారు.